

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





ఆదివారం, ఫిబ్రవరి 22, 2026 | పేజీలు: 4


# కుమ్మెర మల్లన్న జాతరలో అమానుషం

-జాతరకు వచ్చిన భక్తులతో డబ్బులు వసూలు చేస్తున్న నిర్వాహకులు

-డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించినందుకు మహిళా కుటుంబంపై దాడి

-దాడిలో మృతి చెందిన రెండు నెలల చిన్నారి



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ మండలంలోని కుమ్మెరలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో అమానుష ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల మేరకు ఇలా ఉన్నాయి ఈనెల 15 నుంచి 20వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ క్రమంలో బుధవారం కుమ్మెర గ్రామానికి చెందిన చిలికేశ్వరం చంద్రకళ, (భర్త లేట్ జంగయ్య ) వాళ్ళ అమ్మ మరో మహిళతో కలిసి దర్శనానికి వెళ్ళింది. ఈ క్రమంలో గుడిలో ఉన్న ఉంద్యాల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి 100 రూపాయలు ఇస్తేనే గుడిలోనికి రావాలని డిమాండ్ చేశాడు. డబ్బులు ఎందుకు ఇవ్వాలని మహిళల ప్రశ్నించగా మీరు తక్కువ జాతి

-మిగతా 2లో..



# అంకిరావుపల్లి గ్రామంలో మంత్రి పర్యటన

వార్డుల్లో పర్యటించి మహిళలతో మంత్రి ముఖాముఖి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని అధికారులకు ఆదేశాలు



2 లో

# ఎన్నికల నిబంధనప్రకారం ఎస్ఆర్ఎల్ పకడ్బందీగా చేపట్టండి

నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్.



2 లో

# సేవాలాల్ ఆశయాలే సమాజ దిశానిర్దేశం

-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- 287వ జయంతి వేడుకల్లో ఐక్యత, సమానత్వం సందేశం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** సంత్ సేవాలల్ మహరాజ్ 287వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని అయ్యప్ప కొండ, పద్మావతి కాలనీలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ గిరిజన, బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని

-మిగతా 2లో..

# కుమ్మెర మల్లన్న జాతరలో అమానుషం

బోసిడి జముండలు అంటూ వారిపై దుర్భాషలాడాడు. ఆ మహిళను వారి కుటుంబ సభ్యులను కిందికి త్రోసేశాడు. వారి చిన్న కుమారుడు ఏమైంది ఎందుకు కిందికి తోస్తున్నావు అని అడగగా అతనిని మరో నలుగురు కలిసి కింద పడేసి కొట్టి,కొబ్బరికాయల రాడ్ తీసుకొని పొడవడానికి ప్రయత్నించాడు. గణేష్ తప్పించుకోవడంతో గోడ తగిలి నంద్యాల శ్రీనివాస్ రెడ్డికి గాయాలయ్యాయి. కాగా గణేష్ మొబైల్ ఫోను, చంద్రకళ కమ్మలు, వెండి గాజులు తీసుకొని మీరు ఊరికి వస్తే చంపుతాము అని భయభ్రాంతులకు గురి చేశారు. దాడి సమయంలో గ్రామ సర్పంచ్ అక్కడే ఉన్న భయభ్రాంతులకు గురి చేశారుమమ్మల్ని పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిన్న పాపను పక్కనపెట్టి మహిళలు వారి కాళ్లపై పడి వేడుకున్న కూడా కనికరం చూప లేదని కుటుంబ సభ్యులు వాపోయారు . ఈ దాడిలో ఆ చిన్న పాపను యేసు మధు అనే వ్యక్తులు కాళ్లతో తన్నడంతో ఆ చిన్నారి శనివారం మృతి చెందిన విషయం విధితమే దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నాగర్కర్నూల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా కుందేల శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## అంకిరావుపల్లి గ్రామంలో మంత్రి పర్యటన

**కొల్లాపూర్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న అంకిరావుపల్లి గ్రామంలో మంత్రి గ్రామ పంచాయితీ సమస్యలపైన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి గ్రామంలోని వార్డుల సమస్యల పైన వివరించగా స్థానికులతో కలిసి వార్డుల్లో పర్యటించి మహిళలతో మంత్రి ముఖాముఖి చర్చించారు.గ్రామస్థాయిలో విద్య వైద్యం విద్యుత్ సరఫరా వ్యవసాయం ఆర్టీసీ బస్సుల సౌకర్యం వంటి మౌలిక వసతులపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని అధికారులకు ఆదేశాలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ప్రభుత్వం పేదల ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు కార్యకర్తలు భాగస్వాములు కావాలని



పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుపతిరావు నాగరాజు వెంకటస్వామి రాజశేఖర్ గౌడ్ వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో మండలాల వారీగా సమీక్షఅంకిరావుపల్లి పర్యటన అనంతరం ముగిసిన తర్వాత కొల్లాపూర్‌లోని మంత్రి,క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన రెవెన్యూ అటవీ శాఖ అధికారులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై మంత్రి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.భూ సమస్యలు అటవీ అనుమతులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఎదురవుతున్న అడ్డంకులపై అధికారులతో చర్చించారు.

## సేవాలాల్ ఆశయాలే సమాజ దిశానిర్దేశం

పేర్కొన్నారు. సమాజంలో నైతిక విలువలు, సేవాభావం, ఐక్యత, సామరస్యం, ధర్మబద్ధత వంటి సద్గుణాలను పెంపొందించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. యువత సేవాలాల్ మహారాజ్ జీవితం నుండి స్ఫూర్తి పొంది సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బలహీన వర్గాల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక సమానత్వం సేవాలాల్ ఆశయాల్లో కీలకమని, ఆ దిశగా ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రారంభించారు.మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ మమత మాట్లాడుతూ సేవాలాల్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. “ఏక్ జాత్ -- ఏక్ వాత్ -- ఏక్ సాత్” సిద్ధాంతాన్ని స్మరించుకుంటూ బంజారా సమాజం ఐక్యంగా ముందుకు సాగుతోందన్నారు. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధితో పాటు రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పారిశుధ్య వంటి మౌలిక వసతులకు పూర్తి మద్దతు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్ జీవిత చరిత్రపై కరపత్రాన్ని ఆవిష్కరించారు.డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో ఇది చారిత్రాత్మక రోజని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. బ్రిటిష్ పాలన కాలంలో సేవాలాల్ బంజారా సమాజ నిర్మాణం కోసం పోరాడారని, మద్యపానం, జంతు బలి వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని కొనియాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గిరిజన భాషలో మాట్లాడుతూ సేవాలాల్ 1739లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తి మండలంలో జన్మించారని తెలిపారు. చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక చింతనతో సమాజ సంస్కరణలకు కృషి చేశారని వివరించారు. యువత మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. సేవాలాల్ ఆలయం, గిరిజన భవన్ కోసం భూమి కేటాయించిన విషయాన్ని గుర్తుచేస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు.గిరిజన సేవాసంఘం వ్యవస్థాపకుడు ఆర్. శేఖర్ నాయక్ మాట్లాడుతూ అయ్యప్పకొండపై సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ.3 కోట్ల మంజూరుకు అంగీకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రూ.25 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం, హైమాస్ట్ లైట్ల ఏర్పాటులో సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్ ఉపేందర్ రెడ్డి, డీటీడీఓ జనార్ధన్, అర్బన్ తహసీల్దార్ ఘన్సిరామ్ నాయక్, జిల్లా గిరిజన సంఘం జేఏసీ చైర్మన్ అంతిరామ్ నాయక్, జిల్లా గిరిజన సేవాసంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్లు, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.ముగింపులో పాఠశాల విద్యార్థినులు బంజారా వేషధారణలో నృత్యాలు చేసి వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.

## యువకుడు ఆత్మహత్య

**కల్వకుర్తి, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో విషాదం నెలకొంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మార్చాల గ్రామానికి చెందిన సాయి ప్రసాద్ రెడ్డి (26) కల్వకుర్తి పట్టణం విద్యానగర్ లోని భగత్ సింగ్ కాలనీలో నివాసం ఉంటున్న సాయి ప్రసాద్ రెడ్డి శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు తెలిపారు.బిటెక్ పూర్తి చేసిన సాయి ప్రసాద్ రెడ్డి హైద్రాబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కొందరు వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నట్టు బంధువులు ఆరోపిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి



**కొల్లాపూర్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణంలో పరిధిలో ఉన్న తాలూకా గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన సేవాలాల్ వారసులు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ ,ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ చైర్మన్ జ్యోతి, వైస్ చైర్మన్ రహీమ్,అలాగే మునిసిపల్ 19 వార్డుల కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనప్రకారం ఎస్ఆర్ఎల్ పకడ్బందీగా చేపట్టండి

ఊట్కూర్, ఫిబ్రవరి 21 ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) పకడ్బందీగా చేపట్టాలని నారాయణపేటకలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం ఊట్కూర్ తాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. మండలంలో ఎన్నికలప్రాజెనీ మ్యాపింగ్ తహసీల్దార్ చింత రవి ,బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో ప్రగతినిపరిశీలన చేశారు. మండలం యొక్క ప్రోగ్రెస్ తనిఖీ చేస్తూ ఎలెక్షన్ కమిషన్ నిబంధనల మేరకు మ్యాపింగ్ చేయాలని,పెండింగ్ ఉన్న పోలింగ్ కేంద్రాల్లో త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం త్వరగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ మరియు ఇందిరమ్మ ఇళ్ల పూర్తి చేయాలని ఎంపిడిఓ కిషోర్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

### టెన్నిస్‌లో నారాయణపేట అదనపు ఎస్పీకి స్వర్ణ పతకం

**నారాయణపేట , ఫిబ్రవరి 21:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో నారాయణపేట జిల్లా అదనపు ఎస్పీ ఎండి రియాజ్ ఉల్ హక్ విశిష్ట ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు.

55 ఏళ్లు పైబడిన గెజిటెడ్ అధికారుల లాన్ టెన్నిస్ విభాగంలో పాల్గొన్న ఆయన, అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రథమ స్థానాన్ని సాధించారు. టెన్నిస్ కోర్టులో ఆయన ప్రదర్శించిన చురుకుదనం, నైపుణ్యం, క్రీడాస్ఫూర్తి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మస్తీపురం రమేష్ (సీపీ, సైబరాబాద్) గారు స్వయంగా గోల్డ్ మెడల్‌ను అందజేసి అభినందనలు తెలిపారు.జోగులాంబ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ నారాయణపేట జిల్లాకు స్వర్ణ పతకాన్ని సాధించిన అదనపు ఎస్పీని, ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా రంగంలో పోలీస్ అధికారులు రాణించడం జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంతో నారాయణపేట జిల్లా పోలీస్ శాఖకు మరో గౌరవం దక్కింది.

## గ్రూప్-2లో విజయం సాధించిన జి.శేఖర్ డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతల స్వీకారం

**ఇటిక్యాల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి)**

వనపర్తి జిల్లా,గోపాల్‌పేట మండలం,లక్ష్మింపల్లి గ్రామానికి చెందిన జి.శేఖర్ గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించి డిప్యూటీ తహసిల్దార్‌గా ఎంపికయ్యారు.సెప్టెంబర్ 2025లో ఫైనల్ సెలెక్షన్ పొందిన ఆయన,అక్టోబర్ 18, 2025న సీఎం.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్టింగ్ లెటర్‌ను స్వీకరించారు.అక్టోబర్ 24, 2025న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటిసారి బాధ్యతలు చేపట్టిన జి.శేఖర్,ఒక నెల పాటు సెక్షన్‌లో పనిచేశారు.అనంతరం ల్యాండ్ సర్వే విభాగంలో ఒక నెల సేవలందించారు.ఉండవెల్లి మండలంలో జీపీఓగా ఒక నెల పాటు విధులు నిర్వర్తించారు.తరువాత ఆర్ఐ ట్రైనింగ్‌లో భాగంగా ఎర్రబెల్లి మండలం లో రెండు వారాలు,మల్దకల్ మండలంలో మరో రెండు వారాలు పనిచేశారు. 09-02-2026న ఇటిక్యాల మండలంలో డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఫిబ్రవరి 21, శనివారం షాబాద్ గ్రామంలో జీపీఓ నరసింహులతో కలిసి కుటుంబ సభ్యుల ధృవపత్రాలు,ఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మార్వో కార్యాలయంలో నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజలకు త్వరితగతిన,పారదర్శకంగా సేవలు అందించేందుకు



కృషి చేస్తానని జి.శేఖర్ తెలిపారు.భూ సమస్యలు,ఆదాయ ధృవపత్రాలు,పాస్‌బుక్‌లు మరియు ఇతర రెవెన్యూ సంబంధిత సేవలను సమర్థవంతంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.

## ప్రధాన మంత్రి ఉపాధి పథకంపై అవగాహన సదస్సు

### - చిన్న పరిశ్రమల స్థాపనకు ముందడుగు వేయాలని అధికారుల పిలుపు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా పరిశ్రమల శాఖలోని ఈడీసీ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య భవనంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం డీఐసీ యదయ్య పథకానికి సంబంధించిన పూర్తి వివరాలను వివరించారు. అర్హతలు, రుణ పరిమితులు, సబ్సిడీ అంశాలు మరియు దరఖాస్తు విధానం గురించి సమగ్రంగా అవగాహన కల్పించారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ బ్యాంకు రుణాల పొందే విధానం, అవసరమైన పత్రాలు, రుణ మంజూరు ప్రక్రియపై వివరించారు. రుణాలను సకాలంలో వినియోగించి పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.జన శిక్షణ సమితి డైరెక్టర్ సుబ్బారెడ్డి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు మరియు స్వయం




ఉపాధి మార్గాలపై వివరించారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ డీపీఎం రామమూర్తి, డీఆర్‌డీఏ ఏపీఎం రమణ, ఈడీసీ మేనేజర్ మహబూబ్ అలీ, ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరియు 38 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

## చెన్నవెల్లిలో విషాదం : విద్యుత్ షాక్‌తో యువకుడి దుర్మరణం

### - కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు స్నేహితులు

**రాజాపూర్ ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి ) :**

రాజాపూర్ మండల పరిధిలోని చెన్న వెల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసింది. విద్యుత్ షాక్ కు గురై పిట్టల శ్రీకాంత్ (25) అనే యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతుని తండ్రి పిట్టల వెంకటయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గురువారం రాత్రి వీచిన గాలికీ ఇంటికి వచ్చే సర్వీస్ వైర్ తెగి బాత్ రూమ్ పైన పడింది. శుక్రవారం ఉదయం శ్రీకాంత్ ఆ వైరును సరిచేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ లోని ఎస్.వి.ఎస్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శ్రీకాంత్ ప్రాణాలు విడిచాడు.శ్రీకాంత్ మరణవార్త వినగానే చెన్నవెల్లి గ్రామం ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనైంది. ఎప్పుడూ నవ్వుతూ అందరితో కలివిడిగా ఉండే శ్రీకాంత్ ఇక లేడన్న నిజాన్ని గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి హృదయం ఈ ఘటనతో కదిలిపోయింది. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కన్నీరు పెట్టుకున్నారు. స్నేహితులు,

క్రీడాకారుల ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా శ్రీకాంత్ తో కలిసి క్రికెట్ ఆడే అతని క్రీడా సోదరులు, చిన్నప్పటి నుండి కలిసి చదువుకున్న తోటి స్నేహితులు కన్నీటి పర్వంలో మునిగిపోయారు.

తమతో కలిసి మైదానంలో పరుగులు తీసిన మిత్రుడు ఇలా అర్ధాంతరంగా లోకాన్ని విడిచి వెళ్లడంతో వారు తట్టుకోలేకపోతున్నారు.

చేతికి అందివచ్చిన కొడుకు కళ్లముందే విగతజీవిగా మారడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.



## ఏబీవీపీ నాయకుల ముందస్తు హౌస్ అరెస్ట్

రాజాపూర్ ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి ): మహబూబ్ నగర్ జిల్లా, రాజాపూర్ మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నాయకులను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు.ఢిల్లీలోని భారత మండపంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అవమానపరిచారని ఆరోపిస్తూ ఏబీవీపీ ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ ఘటనకు నిరసనగా హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు సిద్ధమైన ఏబీవీపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అడ్డుకున్నారు.శాంతిభద్రతల దృష్ట్యా ఏబీవీపీ నాయకులు గాంధీ భవన్ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు వారిని ఇళ్లలోనే గృహనిర్బంధం చేశారు.

ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా, పోలీసుల తీరు మారడం లేదనీ విమర్శించారు. నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు హన్మగల్ల బాల్ రాజ్, ప్రశాంత్, పవన్, మణికంఠ పాల్గొన్నారు.



## అగ్ని పర్వతాన్ని తలపించిన భారీ అగ్ని ప్రమాదం





**ఐజ (ప్రజా జ్యోతి) 21 ఫిబ్రవరి :అలంపూర్**

అయిజ పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి కి సంబంధించిన కొన్ని కోట్ల రూపాయల విలువైన పరమేశ్వర్ డ్రిప్ ఫ్యాక్టరీ పూర్తిగా మంటల తాకిడికి దగ్ధమైంది.ఈ దుర్ఘటన తెలుసుకున్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు అయిజ మండల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వావిలాల రంగారెడ్డి అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ తక్షణం స్థలానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డిని,కుటుంబ సభ్యులను పరామర్శించి, మంటల్లో దగ్ధమైన ఫ్యాక్టరీని స్వయంగా పరిశీలించారు.ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ..కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కష్టపడి నిర్మించిన ఈ ఫ్యాక్టరీ మంటలకు బలైపోవడం అతి బాధాకరం.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అలంపూర్ నియోజకవర్గంలో అగ్నిమాపక ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నాము.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాడ్లు, పెన్నుల పంపిణీ

**: గోనయో వ్యవస్థాపకులు వడ్ల ప్రశాంత్ చారి**

రాజాపూర్ ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి ) : రాజాపూర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు

గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఏడాది నుంచి నిర్వహిస్తున్న 1000 ప్యాడ్లు 1000 పెన్నుల పంపిణీ కార్యక్రమం విజయవంతం అయింది. అందులో భాగంగా రాజపూర్ మండలంలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాజపూర్ మండల విద్యాధికారి అని శెట్టి సుధాకర్ హాజరయ్యారు. మండల విద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వాళ్ళ భవిష్యత్తుకు 10వ తరగతి అనేది పునాది అలాగే మనం చదువుకున్న చదువు మనకే కాకుండా నలుగురికి, సమాజానికి తోడ్పడాలి అని చెప్పడంతో పాటు అలాగే గోనయో సభ్యులు ఈ కార్యక్రమాలు చేస్తున్నందుకు మండల విద్యా శాఖ తరపున అభినందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అలాగే గోనయో సభ్యులు పాల్గొనడం జరిగింది.



# మైనారిటీ విద్యపై సమగ్ర అధ్యయనం

**-అమ్తుల్ ఫాతిర్ ఫర్హీన్‌కు పిహెచ్‌డీ డిగ్రీ**
**- తెలంగాణలో ముస్లిం మైనారిటీ విద్యార్థుల ఇంగ్లీష్ అభ్యాస సమస్యలపై పరిశోధనకు గుర్తింపు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయం నుండి అమ్తుల్ ఫాతిర్ ఫర్హీన్ పిహెచ్‌డీ డిగ్రీను విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె చేసిన పరిశోధన "తెలంగాణలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో ఇంగ్లీష్ భాష నేర్చుకోవడంలో హైస్కూల్ స్థాయిలో నాన్-ఇంగ్లీషు మీడియం ముస్లిం మైనారిటీ విద్యార్థుల సమస్యలపై ఒక అధ్యయనం" అనే అంశంపై సాగింది. ఈ పరిశోధన ద్వారా సమ్మిళిత భాషా విద్యలో ఉన్న సవాళ్లు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలు, పరిష్కార మార్గాలపై సమగ్ర విశ్లేషణ అందించారు. అమ్తుల్ ఫాతిర్ ఫర్హీన్ తార్నాకలోని సెంట్. ఆన్స్ హై స్కూల్ లో ఎస్ఎస్‌సి పూర్తి చేసి, అనంతరం ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు. సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి విద్యలో మాస్టర్స్ చేశారు. అదేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా మనస్తత్వశాస్త్రం మరియు ఆంగ్లంలో ఎం.ఏ డిగ్రీలను పొందారు. ఇంగ్లీష్ మరియు విద్య విభాగాలలో సెట్స్ అర్హతను కూడా సాధించారు. తన పరిశోధనకు మార్గదర్శకత్వం చేసిన ప్రొఫెసర్ జి. మనోజకు, నిరంతర ప్రోత్సాహం అందించిన హెచ్ఓడీ ప్రొఫెసర్ మాళవికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయయాత్రలో తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మార్గదర్శకులు మరియు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మైనారిటీ విద్యా రంగంలో ఆమె చేసిన పరిశోధన భవిష్యత్ విద్యా విధానాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.



# విద్యార్థుల ఆహారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం ఇవ్వాలి**
**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీదేవి**





**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 21ప్రజా జ్యోతి**
రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్కర్నూల్ సెక్రెటరీ ఏ.శ్రీదేవిశనివారం వెల్దండ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియుబాలిక కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల అన్నంలో పురుగులు వచ్చాయని ఫుడ్ పాయిజన్ జరిగిందఅని వార్త పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్పాఠశాలను తనిఖీచేసి విద్యార్థినిలతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అన్నంలో పురుగులు రావడానికి గలకారణాలను ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకుని విద్యార్థులకుఇచ్చే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.విద్యార్థినిలకు ఏమైనాసమస్యలు ఉంటే మా సంస్థ దృష్టికి తీసుకువస్తేన్యాయం జరిగేవిధంగా చూస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,విద్యార్థినిలు పాల్గొన్నారు.అనంతరం పెనిమిల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన లీగల్ అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలగురించి అవగాహనకల్పింస్తూ విద్యార్థిదశ జీవితంలో అత్యంత కీలకమైనదశ కాబట్టి విద్యార్థులు కష్టపడి చదివిజీవితంలో ఉన్నతంగా స్థిరపడాన్నారు.ఈకార్యక్రమంలో కావ్య జడ జూనియర్ సివిల్ జడ్జ్ కల్వకుర్తి,స్పందన జూనియర్ సివిల్ జడ్జ్ అచ్చంపేట,పాఠశాల ప్రిన్సిపల్,విద్యార్థులుపాల్గొన్నారు.

# మెదడులో అరుదైన సెరిబెల్లర్ ట్యూమర్‌పై విజయం

**- యశోద హాస్పిటల్స్ వైద్య బృందం ప్రాణరక్షక శస్త్రచికిత్స**

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 35 ఏళ్ల యువకుడికి మెదడులో అత్యంత కీలక భాగమైన సెరిబెల్లర్ ప్రాంతంలో ఏర్పడిన అరుదైన గడ్డను యశోద హాస్పిటల్స్, మలక్‌పేట్ వైద్య బృందం విజయవంతంగా తొలగించి ప్రాణాలను కాపాడింది. గత రెండు నెలలుగా తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం వంటి సమస్యలతో బాధపడుతున్న రాఘనాథ్ పటియాల్‌కు వారం రోజులుగా కుడి కంటి చూపు మందగించడం, వాంతులు వంటి లక్షణాలు కనిపించాయి. దీంతో 21-12-2025న ఆసుపత్రిలో చేరగా వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించారు. పరిశీలనలో మెదడులో ఎడమ వైపు సెరిబెల్లర్ ప్రాంతంలో స్పేస్ ఆక్యుపయింగ్ లీషన్ (ఎస్ ఓ ఎల్) ఉన్నట్లు గుర్తించారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ బొమ్మి నేతృత్వంలోని వైద్య బృందం ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను సవాలుగా స్వీకరించింది. 24-12-2025న జనరల్ అనస్థీషియా కింద లెఫ్ట్ సబ్-ఆక్సిపిటల్ క్రానియోటమీ విధానంతో గడ్డను పూర్తిగా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం రోగిని న్యూరో ఐసీయూలో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచారు.వైద్యుల నిరంతర పర్యవేక్షణలో రోగి ఎటువంటి న్యూరోలాజికల్ లోపాలు లేకుండా వేగంగా కోలుకొని, 26-12-2025న ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు.
ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ బొమ్మి మాట్లాడుతూ, "సెరిబెల్లర్ ప్రాంతంలో గడ్డలు మెదడులో ఒత్తిడిని పెంచి చూపు సమస్యలు, శరీర సమతుల్యత లోపం వంటి సమస్యలకు దారితీస్తాయి. అధునాతన మైక్రో సర్జికల్ సాంకేతికతలతో ఎటువంటి నర నష్టం జరగకుండా గడ్డను తొలగించగలిగాము" అని తెలిపారు.
ఈ విజయంపై ఆసుపత్రి డైరెక్టర్ గౌరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర వైద్య బృందాన్ని అభినందించారు.




## అలంపూర్ ఆలయానికి మంత్రి రాక

**ఈనెల 23న అలంపూర్ కి కేంద్రమంత్రి పర్యటన**
**కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతీ) ఫిబ్రవరి:21:సోమవారం 23నఅలంపూర్ ఆలయాలను దర్శించుటకు ఉదయం 9:40నిమిషాలకు అలంపూర్ కి హెలికాప్టర్ ద్వారా చేరుకొని రోడ్డు మార్గంలో వెళ్లి శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమార స్వామి చేరుకుంటారు.

## మల్లేశ్వరం కృష్ణా నది తీరంలోవ్యవసాయ పొలంలోగుర్తుతెలియనిశవం లభ్యం



**కొల్లాపూర్ ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి**
మల్లేశ్వరం గ్రామం కృష్ణానది తీరంలో వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని శవం ఉన్నట్లు గ్రామస్తుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి ఎస్సై రామన్ గౌడ్ చేరుకుని గ్రామస్తుల సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ప్రకటన తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండలం మల్లేశ్వర గ్రామంలో శనివారం ఉదయం గుర్తుతెలియని శవాన్ని గుర్తించినట్లు గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని పెంట్లవెల్లి ఎస్ఐ రామన్ గౌడ్ తెలిపారు గ్రామస్తుల సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని శివ పంచనామ చేసి పోస్టుమార్టం కోసం కొల్లాపూర్ కు తరలించినట్లు ఆయన తెలియజేశారు కేస్ నమోదు చేసుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు
ఇది ఇలా ఉండగా కృష్ణా నదిలో చేపలు పట్టడానికి వచ్చిన వైజాగ్ కు చెందిన కూలి పని కోసం వచ్చిన జాలరుగా ఆ గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**
బీజినపల్లి మండలంలోని మంగనూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహిచి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని గ్రామాభివృద్ధి,ప్రజల సంక్షేమానికిఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు,భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా శనేశ్వర స్వామికి అభిషేక పూజలు

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 21ప్రజా జ్యోతి**

శ్రీ విశ్వవసు సంవత్సరం ఫాల్గుణ మాసం శుక్ల పక్షం చవితి శనివారం బీజినేపల్లి మండలంలోనినంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ప్రత్యేకంగా అభిషేకాల నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ప్రతి ఒక్కరు జన్మరిత్యా,గోచార రీత్యా శనిగ్రహదోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలన్నారు.ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామికి ప్రత్యేక అర్చన పూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,



పుల్లయ్య,అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్,ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# అంజి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసి కార్యకర్త రుణం తీర్చుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**

కుమ్మరి అంజి పార్థివ దేహానికి పూలమాలతో నివాళి అర్పించి అంజి అంతిమయాత్రలో పాడెను మోసి కార్యకర్త రుణం తీర్చుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.కోడేరు మండలం నర్సాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ వార్డ్ మెంబర్ కుమ్మరి అంజి రోడ్ ప్రమాదం లో గాయపడి కల్వకుర్తి యెన్నంమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం మృతి చెందారు. కార్యకర్త అంజి చనిపోయాడు అన్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శనివారం రోజు అంజి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగాఅంజి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు కార్యకర్త రుణం తీర్చుకున్న ప్రజా నాయకుడు. పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలు కార్యకర్తలేని లోటు తీర్చలేనిది అని పార్టీ జీర్ణించుకోలేకపోతుందని మాట్లాడారు. అంజి కుటుంబాన్ని భారాన్ని పోషించే వ్యక్తి లేనందుకు కుటుంబ సభ్యుల ఆవేదనలు, అంజి కుటుంబ సభ్యులకు



ధైర్యం చెప్పారు. కార్యక్రమంలోవారితో పాటు గ్రామ సర్పంచ్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అక్రమ అరెస్టులు అన్యాయం

## బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్ చారి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ):**

చలో గాంధీభవన్ ముట్టడికిబయలుదేరుతున్న బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్టేషన్కు తరలించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న ఏఐ గ్లోబల్ సమ్మిట్ లో దేశాన్ని అగౌరపరిచే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు వ్యవహరించిన తీరుకు నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం చలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. దాంతో పోలీసులు కల్వకుర్తి పట్టణంలోని బీజేవైఎం, నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్ చారి మాట్లాడుతూ చలో గాంధీభవన్ కార్యక్రమానికి తరులుతున్న తమని అరెస్టు చేయడం అన్యాయం అన్నారు.అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం నాయకులు కుంభం చందు ముదిరాజ్, మాయని రాజశేఖర్, కేతవత్ వంశీ, దేవర్ల మహేష్, దేరంగుల శివ, సురేష్, నవీన్, చైతన్య, శ్రీకాంత్, అరవింద్ రెడ్డి, వి.నరేష్ , శివ కృష్ణ, సాయి, లక్ష్మీనరసింహ, వినయ్, రాజ, రఘు, తదితరులున్నారు.




# తపాలా బావిని శుభ్రం చేయించిన సర్పంచ్ చిట్టమ్మ సురేందర్ గౌడ్

**కొల్లాపూర్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రంలోని తపాలా భావి స్థలములో చెత్తాచెదారం ముండ్ల కంపలతో అధ్వానంగా ఉన్న స్థలాన్ని సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ శనివారం రోజు చెత్తాచెదారం ను ముండ్ల కంపను తొలగించి తపాలా బావిని అందంగా తయారు చేశారు. అట్టి స్థలము ఇతరులు ఆక్రమించకుండా గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకుని బౌండరీ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామపంచాయతీకి ఆదాయము వచ్చే విధంగా భవిష్యత్తులో తపల బావి ప్రదేశంలో నిర్మాణాలు చేపడతామని సర్పంచ్ మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి సుమలత శశింద్ర ప్రసాద్, పెంట్లవెల్లి పట్టణ అధ్యక్షులు నైనాల మల్లికార్జున్,వార్డు మెంబర్లు యాగోస్, ఖలీల్ నాయకులు అబ్దుల్,రఫీ, రవి గౌడ్, తొండ రఘు, కంసాలి రాజు మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ కౌన్సిలర్లకు ఘన సన్మానం చేసిన మాజీ ఎమ్మెల్యే



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 21:**

అలంపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఐదు వార్డులలో గెలవడంతో హైదరాబాద్ లో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ. సంపత్ కుమార్ నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా అలంపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు కలువగా కౌన్సిలర్లకు ఘన సన్మానం చేసి అభినందించిన అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని వార్డులలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి ప్రజా మన్ననలు పొందాలని కౌన్సిలర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో 5 వార్డుల కౌన్సిలర్లు అలంపూర్ ఇన్చార్జి లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఉచిత జీవన్ యోగ శిక్షణ తరగతులు

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**




సనాతన ధర్మ రక్షణ అలయెన్స్ కమిటీ,సప్త ఋషి ఆశ్రమం వారి ఆధ్వర్యంలో రెండవ యోగా శిక్షణ తరగతులు ఉచితంగా జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు మరియు సోమవారం తెల్లవారుజామున 5:30 గంటలకు పాత మార్కెట్ యార్డ్ లోని శివాలయంలో యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా గురూజీ బీరెల్లి చంద్రారెడ్డి తెలిపారు.ఈ శిక్షణా తరగతులు 15 రోజులపాటు నిర్వహిస్తామనిశిక్షణలో వివిధ రకాల యోగాసనాలు,సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించుటకు కావలసిన ఆహార,శారీరక నియమాలను,ఆధ్యాత్మిక విషయాలను వివరంగా నేర్పుతున్నట్లు తెలిపారు. ఉత్సాహవంతులు, యువత,మహిళలు అధిక సంఖ్యలో హాజరైశిక్షణా తరగతులను వినియోగించుకోవాలన్నారు.

# రెండు బైకులు ఢీ, ఒకరికి తీవ్ర గాయాలు

**చిన్నంబావి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్న మారూర్-క్రాస్‌రోడ్ దగ్గర శనివారం రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పెంట్లవెల్లి మండలం గోప్లాపూర్ గ్రామానికి చెందిన గొల్ల రామచంద్రుడు తీవ్రంగా గాయపడ్డాడు ఏపీ 22 హెచ్ 9100 నంబర్ గల బైక్‌పై ప్రయాణిస్తున్న రామచంద్రుడికి ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో అతడి పరిస్థితి ప్రాణాపాయంగా ఉన్నట్లు సమాచారం. ఘటనను గమనించిన స్థానికులు, పోలీసు సిబ్బంది వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న చిన్నంబావి మండల 108 అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ నరేందర్, డ్రైవర్ రాఘవేందర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం అతడిని కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికు తరలించారు. వైద్యుల సలహాల మేరకు తగిన చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉండగా, పోలీసులు ఘటనపై విచారణ ప్రారంభించారు.

